## దేవుని సంకల్పమేమి?

I. దేవుడు అబ్రాహామునకు బయలుపరచిన సంకల్పమేమి?

1. దేవుడు అబ్రాహామును గొప్ప ________________________ చేతునని వాగ్దానము చేశాడు. ఆది. 12:1, 2
2. భూమిమీదనున్న కుటుంబములన్నీ అతని ద్వారా __________ ఆది. 12:3
3. ఆశీర్వాదం________________________ సంతానం ద్వారా వచ్చెను. ఆది. 22:18; గలతీ. 3:16

II. గొప్ప జనము వృద్ధి పొందినది ఎలాగు?

1. ఎవని పేరు______________________ గా ఆది. 32:28 మార్చబడిందో, ఆ యాకోబును_____________________దేశములో గొప్ప జనముగా చేతునని దేవుడు వాగ్దానం చేశాడు. ఆది. 46:2, 3
2. ఐగుప్తులోనికి వెళ్లిన________మందినుండి (నిర్గమ. 1:5)_______మంది యుద్ధము చేయగల జనము (సంఖ్యా. 1:45, 46), ఇశ్రాయేలీయులు బయటికి వచ్చినప్పుడు____________ లేవీయులు కాక. సంఖ్యా. 3:39

III. ఇశ్రాయేలీయుల దేశమునకు చట్టమేది?

1. వారి చట్టము (ధర్మశాస్త్రము)____________ చేత ఆజ్ఞాపింపబడి (ద్వితీయో. 4:2, 5) ______________________జనముగా ఉందునట్లు వారికి అనుగ్రహింపబడింది. ద్వితీయో. 4:7, 8
2. వారు స్వాధీనపరచుకొనబోవు__________________ఈ చట్టాన్ని వారు ఆచరించాలి. ద్వితీయో. 4:5
3. దేవుడు వారితో ఒక_______________ చేసి, పది ఆజ్ఞలను వారికిచ్చెను. ద్వితీయో. 4:13
4. వారు ఆ నిబంధనను అనుసరించినట్లయితే, వారు________________ అయ్యుంటారు, మరియు___________________దేవుడు వారి దినాలను ఆ___________________ దీర్ఘంగా చేస్తాడు. ద్వితీయో. 5:33
5. వారు ఆ నిబంధనను అతిక్రమించినట్లయితే (లేవీ. 26:14, 15), దేవుడు వారిని ఆయా దేశాలలో____________________మరియు వారి దేశము పాడైపోవును. లేవీ. 26:33

IV. మొదటి నిబంధనతో ఉన్న సమస్య ఏమి? హెబ్రీ. 8:6, 7


1. ధర్మశాస్త్రము క్రింద ఉన్నవారు________నకు లోనైయున్నారు. గలతీ. 3:10
2. అది_______ పరిచర్య, మరియు____________. 2 కొరింథీ. 3:6, 7, 9
3. దానిని అతిక్రమించినవారు_____________ చంపబడ్డారు. హెబ్రీ. 10:28

V. కనికరమును ప్రసాదించడానికి దేవుడు ఏమి జరిగించాడు?

1. దేవుడు______________నిబంధనను వాగ్దానం చేశాడు, మొదటిదానివలె. యిర్మీయా 31:31, 32

2. రెండవ నిబంధన క్రింద దేవుడు_______________________యుంటానని సెలవిచ్చాడు. హెబ్రీ. 8:12
3. __________________నిబంధన కాలములో జరిగిన అపరాధములను విమోచనము కలుగుటకై యేసు మృతినొందాడు. హెబ్రీ. 9:15
4. యేసు యొక్క _____________________ క్రొత్త నిబంధనను అమలులోనికి తెచ్చింది. హెబ్రీ. 9:16, 17
5. రెండవ దానిని___________ ఆయన _________ఎత్తివేశాడు. హెబ్రీ. 10:9
6. రెండవది శ్రేష్ఠమైనదై మరి________________________ వాగ్దానములతో కూడినదైయుంది. హెబ్రీ. 8:6; 1 పేతురు 1:3, 4

Copyright 1987 - Gospel Light Pub. Co., Delight, Ark. 71940



స్టడీ షీటును ప్రెసెంట్ చేయడం:

# "దేవుని సంకల్పమేమి?"

"దేవుని సంకల్పమేమి?" అనే షీటు ప్రారంభపు స్టడీ షీటుగా ఉపయోగించవచ్చు లేదా "పాప మరణాలకు మూలమేది?" అనే షీటు వెంట క్రమంగా దీన్ని ఉపయోగించ వచ్చు.

**ఉద్దేశం**

"దేవుని సంకల్పం" అనే షీటు యొక్క ఉద్దేశం – ఆదినుండి దేవునికి సంకల్పం ఉందని సూచించడమే. పాత నిబంధన గైడ్‌లైన్సు యిచ్చిందని, ఇశ్రాయేలు దేశానికిని, జనులకును ధర్మశాస్త్ర చట్టాలు యివ్వబడ్డాయని, క్రొత్త నిబంధన క్రైస్తవులను గైడ్ చేయడానికి అనుగ్రహింపబడిందని ఈ పాఠంలో ఉపాధ్యాయుడు చూపించవచ్చు.

**సంక్షిప్తంగా పాఠం**

తనను గొప్ప జనముగా చేసి, తన సంతానమైన క్రీస్తు ద్వారా సమస్త జనములను ఆశీర్వదించనున్నట్టు దేవుడు తన సంకల్పాన్ని అబ్రాహాముకు బయలుపరచాడు. ఈ జనాంగం ఐగుప్తులో పెంపొందించబడింది. సీనాయి పర్వతము వద్ద దేవుడు మోషే ద్వారా వారికి ధర్మశాస్త్రాన్ని అనుగ్రహించాడు. ఈ ధర్మశాస్త్రము వారికి దీవెనను తెచ్చేదానికి బదులు, వారిని శాపం క్రిందికి తెచ్చింది. దేవుడు వాగ్దానం చేసినట్టే ప్రభువైన యేసు ద్వారా దీవెన వచ్చింది.

---

**పరిచయం**

["పాప మరణముల మూలమేది?" అనే స్టడీ షీటును మొదటిగా ఉపాధ్యాయుడు ఉపయోగించి ఉన్నట్టయితే, అతడు ఆ స్టడీ షీటును క్లుప్తంగా రివ్యూ చేయాలి.] ఆదాము హవ్వల ద్వారా పాపము లోకములోనికి వచ్చింది. ఇది జరుగుతుందని దేవునికి ముందే తెలుసు, గనుక పాపక్షమాపణను అనుగ్రహించే సంకల్పాన్ని ఆయన ముందుగానే సిద్ధంచేసి ఉంచాడు. ఈ పాఠము దేవుని సంకల్పాన్ని తెలియజేస్తుంది.

**I. సంకల్పం బయలుపరచబడింది**

1. దేవుని సంకల్పాన్ని ఆలోచించడంలో, బైబిల్లో తొలియందే, బైబిలు ఆరంభానికి సమీపంలోనే మనం ప్రారంభించాలి. ఎవని పేరు అబ్రాహాముగా మార్చబడిందో ఆ

అబ్రాముకు దేవుడు తన సంకల్పాన్ని బయలుపరచాడు ("అబ్రాము" అంటే "హెచ్చింప బడిన తండ్రి" అని; "అబ్రాహాము" అంటే "జనములకు తండ్రి" అని అర్థం ఆది. 17:5).

దేవుని సంకల్పంలో రెండు ప్రధానమైన విషయాలున్నాయి. తన స్వదేశాన్ని విడిచివస్తే దేవుడు అబ్రాముకు ఏమి వాగ్దానం చేశాడు? [ఆది. 12:1, 2లను చదువు.] అబ్రామును ఏమిగా దేవుడు గొప్ప చేస్తానన్నాడు? ["జనము" అనే మాటతో ఖాళీని పూరించుము.]

2. మరొక గొప్ప వాగ్దానాన్ని కూడా దేవుడు యిందులో చేర్చాడు. అదేంటి? [ఆది. 12:3ను చదువు.] అతని మూలమున సమస్త జనములు ఏమౌతారు? ["ఆశీర్వదింపబడతారు" అనే మాటతో ఖాళీని పూరింపుము.]

[స్టడీ షీటు యొక్క వెనుక భాగంలో "అబ్రాహాము" అని వ్రాయి. తరువాత 1. "జనము" మరియు 2. "దీవెన" అని రాయి. 120వ పేజీ చూడు.]

3. అది అతని మూలముగా వచ్చినా, దీవెన అబ్రాహాముచే అనుగ్రహింపబడేది కాదు. అది ఎలా నెరవేర్చబడుతుంది? [ఆది. 22:18; గలతీ. 3:16లను చదువు.] అబ్రాహాము యొక్క ఒకే ఒక (సంతతి) వలన ప్రసాదింపబడుతుంది. ఆ సంతతి ఎవరు? ["క్రీస్తు" అనే పదంతో ఖాళీని పూరించు.] క్రీస్తు తెచ్చే దీవెన లేక ఆశీర్వాదము కేవలం ఇశ్రాయేలు జనాంగానికి మాత్రమే గాక, భూమిమీదనున్న సమస్త జనములకు కూడా ఉద్దేశింపబడింది. [స్టడీ షీటు వెనుక కాగితానికి మధ్యలో "ఆశీర్వాదము" అనే దానినుండి గీత గీసి, "సంతతి" అనే మాటను రాయి. అక్కడనుండి కుడి వైపుకు గీత గీసి సిలువ గురుతువేయి. 120వ పేజీ చూడు.]

అబ్రాహాముకు చేయబడిన రెండు వాగ్దానాలను ఆధారం చేసికొని బైబిలు రెండు భాగాలుగా విభజింపబడింది. అబ్రాహామునుండి వృద్ధి పొందిన **జనము** అనేది పాత నిబంధన యొక్క ముఖ్య అక్కరయైయుంది, **జనమును** గూర్చి ఒకడు చదవగోరితే, అతడు పాత నిబంధన చదువుతాడు. **ఆశీర్వాదాన్ని** గూర్చి చదువగోరితే, అతడు క్రొత్త నిబంధనను చదువుతాడు.

## II. జనము యొక్క అభివృద్ధి

1. ఆదికాండములోని మిగిలిన భాగము జనము యొక్క అభివృద్ధిని గూర్చి తెలియజేస్తుంది. గొప్ప జనము అభివృద్ధిపొందే కార్యక్రమంలో యాకోబు ప్రధాన పాత్ర వహిస్తున్న కారణాన అతని పేరు మార్చబడింది. [ఆది. 32:28ను చదువు.] యాకోబు పేరును దేవుడు ఏమిగా మార్చాడు? [ఖాళీని "ఇశ్రాయేలు" అనే పదంతో పూరించు, దానికి అర్థం "దేవునితో పోరాడువాడు".] ఇశ్రాయేలీయులు యాకోబు సంతతియై యున్నారు. బైబిలును చదివేటప్పుడు నీవు ఈ విషయాన్ని మనస్సులో ఉంచుకో. జనము మరియు ఇశ్రాయేలీయులు యాకోబు సంతతియై ఉన్నారు. ["అబ్రాహాము"నకు క్రింద "ఇస్సాకు" అనే పదాన్ని వెనుక రాసి అతడు అబ్రాహాము కుమారుడని వివరించు. దానికి క్రింద "యాకోబు (ఇశ్రాయేలు)" అని రాసి, ఇతడు ఇస్సాకు కుమారుడని వివరించు. యాకోబు పేరు క్రింద "12" రాసి, యాకోబుకు పన్నిద్దరు కుమారులని, వారినుండి ఇశ్రాయేలీయుల పన్నెండు గోత్రాలు వచ్చాయని వివరించు. 120వ పేజీ చూడు.]

[ఈ సమయంలో, యాకోబు కుమారులు తమ సహోదరుడైన యోసేపును వర్తకులకు అమ్మివేయగా వారు అతనిని ఐగుప్తునకు తీసికొనివచ్చిన సంగతిని ఉపాధ్యాయుడు వివరించాలి. అతడు పోతీఫరునకు సేవ చేస్తుండే దినాలలో, పోతీఫరు భార్య అతని మీద అబద్ధంగా నిందవేసి చెరసాలలో వేయగా, అక్కడ అతడు పానదాయకుల అధిపతియొక్కయు భక్ష్యకారుల అధిపతియొక్కయు కలలకు భావం తెలుపుతాడు. అటు తరువాత తన కలలచే కలతచెందిన ఫరోకు వాటి భావం యోసేపు చెప్పగలడన్న సంగతి పానదాయకుల అధిపతి ఫరోకు తెలుపుతాడు. ఫరో యొక్క కలలకు యోసేపు అర్థం చెప్పినందున, ఏడు సంవత్సరాల కరువు కాలంవరకు ఏడు సంవత్సరాల సమృద్ధి కాలంలోని ఆహార ధాన్యాలను సమకూర్చే బాధ్యతను ఫరో యోసేపునకు అప్పగించాడు.

కరువు వచ్చినప్పుడు, ఐగుప్తులో ధాన్యం కొనడానికి యాకోబు యోసేపు యొక్క సహోదరులను పంపుతాడు. రెండవమారు వారు ధాన్యం కొనడానికి వచ్చినప్పుడు యోసేపు తన సహోదరులకు తన్ను తాను బయలుపరచుకొంటాడు. తమ తండ్రిని ఐగుప్తునకు తోడుకొని రమ్మని వారిని పంపుతాడు. ఐగుప్తునకు రమ్మని వారు యాకోబును అడిగినప్పుడు, ఐగుప్తుకు వెళ్లాలా వద్దా అనే నిర్ణయాన్ని యాకోబు తీసికొనలసియుంది. దాని విషయమై అతడు ఆలోచించుకొంటున్నప్పుడు, దేవుడు అతనికి ప్రత్యక్షమయ్యాడు.]

దేవుడు యాకోబుతో ఏమని చెప్పాడు? [ఆది. 46:2, 3 చదువు.] యాకోబు సంతతివారు ఏ దేశంలో గొప్ప జనముగా వృద్ధి చెందారు? ["ఐగుప్తు" అనే పదంతో ఖాళీని పూరించు. వెనుకతట్టు ఒక చతురస్రమును గీసి, దానిలో "ఐగుప్తు" అని రాయి. 120వ పేజీ చూడు.]

2. యాకోబు తనతోపాటు తన పిల్లలనందరిని తీసికొని వెళ్లాడా? అతనితో వెళ్లినవారెందరు? [నిర్గమ. 1:5 చదువు.] యాకోబుతో ఐగుప్తునకు వెళ్లినవారెందరు? [ఖాళీని "70"తో పూరించు.]

వీరు త్వరిత గతిని విస్తరించారు. [నిర్గమ. 1:7-9 చదువు.] మోషే వారిని ఐగుప్తునుండి వెలుపలికి నడిపించినప్పుడు, జనాభా లెక్కలు తీయవలసినదిగా మోషే అహరోనులు ఆజ్ఞాపించబడ్డారు. ఆ జనాభా లెక్కలలో ఎవరు చేర్చబడవలసియుంది? [సంఖ్యా. 1:1-3 చదువు.] వారి సైన్యంలో ఎంతమంది పురుషులున్నారు? [సంఖ్యా. 1:45, 46 చదువు.] సైన్యంగా ఉన్నవారెందరు? [ఖాళీని "603,550"తో పూరించు.] ఈ సంఖ్యలో చేర్చబడనివారెవరు? ఎందువలన? [సంఖ్యా. 1:47-50 చదువు.] ఇశ్రాయేలు జనాంగంయొక్క మతపరమైన కార్యాలను జరిగించవలసియున్నది గనుక యిందులో లేవీయులు చేర్చబడలేదు.

ఈ లేవీయులెవరు వారి సంఖ్యలో చేర్చబడినవారెందరు? [సంఖ్యా. 3:39 చదువు.] [ఖాళీని "22,000"తో పూరించు. ఐగుప్తునుండి బయటికి వెళ్లుతున్నవారు "603,550" మరియు "22,000"గా వెనుకతట్టు వ్రాయి. 120వ పేజీ చూడు.] ఇశ్రాయేలీయులకు 603,550 సైన్యమును, లేవీ గోత్రంలో 22,000 మంది పురుషులును ఉన్నారు. అంత భారీగా సైన్యమున్నప్పుడు, అంతమంది యాజకులున్నప్పుడు ఆయా అంచనాలు మూడునుండి అయిదు మిలియన్ల మధ్య జనులు ఉండవచ్చునని తెలియజేస్తున్నాయి.

కనాను దేశంలో చాల అల్పంగా ప్రారంభమై, దేవుడు వాగ్దానం చేసినట్టే ఇశ్రాయేలు జనాంగం బహుగా విస్తరించింది. [నీకు దేశ పటం ఉన్నట్టయితే, అబ్రాహాము పాలస్తీనాకు చేసిన ప్రయాణము, తన సంతతివారు ఐగుప్తునకు వెళ్లి తిరిగి సీనాయి కొండకు వచ్చిన సంచారాలన్నిటిని గుర్తించు.]

## III. దేశం కొరకు చట్టం

1. ఇశ్రాయేలు (యాకోబు) సంతతివారు ఐగుప్తు రాకముందు, వారు కొద్దిమంది జనులే, అందునుబట్టి ఒక దేశానికి ఉండేలాటి చట్టం అవసరం లేకపోయింది. వారు ఐగుప్తులో ఉండగా, వారు ఐగుప్తీయుల చట్టం లేక నియమావళి ప్రకారం జీవింప బలవంతపెట్టబడ్డారు. అయితే ఇప్పుడు వారు ఒక స్వాతంత్ర్యంతో కూడిన జనాంగంగా మారిపోయారు, గనుక వారికి జాతీయ చట్టం అవసరమయ్యింది.

వారికి ధర్మశాస్త్రాన్ని యిచ్చిందెవరు? [ద్వితీయో. 4:2, 5 చదువు.] ఎవరి చట్టాన్ని మోషే వారికిచ్చాడు. ["ప్రభువు" అనే పదంతో ఖాళీని పూరించు.] ఇది లోకమంతటికి కాదు, వారికి అనుగ్రహించిన చట్టం మాత్రమే [ద్వితీయో. 4:7, 8; కీర్తన. 147:19, 20లను కూడా చదువు.] అది వారికి చట్టం ఏ విధంగా? ["జనముగా" అనే దానితో ఖాళీని పూరించు.] దేవుడు వారికనుగ్రహించిన ఈ దేశీయ లేక జాతీయ చట్టం నైతిక చట్టంగాను, మతపరమైన చట్టంగాను ఉంది.

2. ఈ చట్టం ఎక్కడ అనుసరించబడాలి? [ద్వితీయో. 4:5 చదువు.] వారు దీనిని ఎక్కడ ఆచరించాలి? ["దేశము" అనే పదంతో ఖాళీని పూరించు.] భూమిమీదనున్న జనులందరికి కాక, ఇశ్రాయేలు దేశంలో నివసించే వారికేనన్నట్టు ఆ చట్టం యొక్క స్వభావం సూచిస్తుంది.

ఇశ్రాయేలు దేశానికి వేలకొలది మైళ్ల దూరంలో ఉన్నవారికి ఆ చట్టం ఏలాటి సమస్యలను కలిగిస్తుందో గమనించు. దేవుడు కోరుకున్న యెరూషలేములో సంవత్సరానికి ముమ్మారు ప్రత్యక్షం కావాలి (ద్వితీయో. 16:16). వారు దేవుని వెదకవలసినదియు, వారి దశమ భాగములు, ప్రతిష్ఠార్పణలు తేవలసినదియు ఈ చోటుకే (ద్వితీయో. 12:5-11; 14:22-25). న్యాయ సంబంధమైన కార్యాలు యిక్కడే తీర్చవలసి ఉంటుంది (ద్వితీయో. 17:8, 9), నరహత్య చేసినవాడు ఇశ్రాయేలు దేశంలోనున్న ఆరు పట్టణాల లోనికే పారిపోవాలి (సంఖ్యా. 35:6). ఇది ఇశ్రాయేలీయులు తమ దేశమందు అనుసరించవలసిన చట్టం.

3. ఈ విధులు కట్టడలతోపాటు, వారి ధర్మశాస్త్రానికి (చట్టానికి) మరొక విశేషముంది. ఇందులో ఏమి చేర్చబడింది? [ద్వితీయో. 4:13, 14 చదువు.] దేవుడు వారితో ఏమి చేశాడు? ["నిబంధన" అనే మాటతో ఖాళీని పూరించు. వెనుకతట్టు ఒక పర్వతాన్ని గీసి, "సీనాయి కొండ" అని పేరుపెట్టు. దాని క్రింద "నిబంధన," దానిక్రింద "పది ఆజ్ఞలు" అని వ్రాయి. 120వ పేజీ చూడు.]

నిబంధన అంటే ఏమి? నిబంధన అంటే ఒక ఒడంబడిక, లేక ఒప్పందం లేక కాంట్రాక్ట్. ఈ కాంట్రాక్ట్‌లో పది ఆజ్ఞలను గైకొనడం ఇశ్రాయేలీయుల యొక్క

బాధ్యతయై ఉంది.

4. నిబంధనలోని వారి భాగంగా ఇశ్రాయేలు పది ఆజ్ఞలను గైకొంటే, ఏమి చేయడానికి దేవుడు వాగ్దానం చేశాడు? [ద్వితీయో. 5:33 చదువు.] పది ఆజ్ఞలను యిచ్చిన తరువాత ఆయన చేసిన వాగ్దానమిది (ద్వితీయో. 5:1–21). వారు దానిని గైకొనినట్లయితే, వారికి దేవుడు ఏమి చేస్తానని వాగ్దానం చేశాడు? వారు ఏమైయుంటారు? ("జీవిస్తారు," "క్షేమంగా," "దేశములో"). ఇశ్రాయేలీయులకు ఏమి చేయడానికి దేవుడు తనను బద్ధునిగా చేసికొన్నాడో గమనించు. భౌతికమైన దీవెనలు అనుగ్రహిస్తానని ఆయన వాగ్దానం చేశాడు.

5. వారు ఆ నిబంధనను భంగం చేసికొన్నట్టయితే, దేవుడు వారికి ఏమి చేస్తాడు? [లేవీ. 26:14, 15, 33 చదువు.] వారి భూమి వారివద్దనుండి తీసివేయబడుతుంది, మరియు ఆ తరువాత ఏమి జరుగుతుంది? ["చెదరిపోతారు" అనే పదంతో ఖాళీని పూరించు.] యూదులు ఈ దినాన ఎందుకు చెదరిపోయినవారయ్యారు? దేవుడు వారితో చేసికొన్న ఒప్పందాన్ని వారు భంగం చేసికొన్నారు గనుక. దానిలో ఒక భాగంగా, వారు ఎవరి మధ్య చెదరిపోయారో వారి మధ్య ఒక "సామెతగా" నిలిచిపోయారు (ద్వితీయో. 28:37).

## IV. **సమస్య**

1. దేవుడు ఇశ్రాయేలీయులకు ప్రసాదించిన ధర్మశాస్త్రము మంచి ప్రమాణమైయుంది, కాని దానిలో ఒక సమస్య కన్పిస్తుంది (హెబ్రీ. 8:6, 7). లోపము దానిలో ఉన్నట్టు గోచరిస్తుంది.

ధర్మశాస్త్రంలో ఉన్న లోపమేమి? ఎవరికి అది అనుగ్రహింపబడిందో వారికి అది ఏమి చేసింది? [గలతీ. 3:10 చదువు.] దాని క్రిందనున్న వారు ఏమైయున్నారు? ["శాపము" అనే పదంతో ఖాళీని పూరించు.] ఏ తప్పు చేయకుండ దానిలో ఉన్నదంతా వారు గైకొనాలి (గలతీ. 3:10). వారిలో ఎవడూ ఈ పని జరిగించలేదు.

2. ఈ కారణాన్నిబట్టి, ఏ విధమైన నియమమని మనం భావించాలి? [2 కొరింథీ. 3:6, 7, 9లను చదువు.] అది ఏ విధమైన పరిచర్య? ["మరణము" మరియు "శిక్షావిధి"కి కారణమైన అనే మాటలతో ఖాళీలను పూరించు.] అది మరణ కారణమైన పరిచర్య ఎందువలనంటే, దానిని అతిక్రమించినవారు సహజంగా మరణంతో శిక్షింపబడ్డారు. బుద్ధి పూర్వకంగా ధర్మశాస్త్రాన్ని అతిక్రమించినవారికి పాపక్షమాపణ ఏర్పాటు అందులో చేయబడలేదు (సంఖ్యా. 15:27–31).

3. ధర్మశాస్త్రాన్ని బుద్ధిపూర్వకంగా అతిక్రమించిన వ్యక్తికి ఏమి సంభవించింది? [హెబ్రీ. 10:28 చదువు.] అతడు చంపబడ్డాడు, ఏమి లేకుండ? ["కనికరము" అనే దానితో ఖాళీని పూరించు.] [స్టడీ షీటు వెనుక: "1. శాపము"; "2. మరణము"; "3. శిక్షావిధి"; "4. కనికరము లేకుండ" మరియు "5. కృప లేకుండ (గలతీ. 5:4)" అని వ్రాయి [120వ పేజీ చూడు.] అబ్రాహాము సంతతి ద్వారా సమస్త జనములను ఆశీర్వదింతునని దేవుడు వాగ్దానం చేశాడు, కాని ధర్మశాస్త్రం శాపాన్ని తెచ్చింది,

అందువలన సమస్త జనములను దేవుడు ధర్మశాస్త్రము ద్వారా దీవించ సంకల్పించలేదని తేటబడుతుంది.

దాని క్రింద జీవించిన మనుష్యులు దీవించబడే దానికంటె, శాపమే అనుభవించి ఉన్నట్టయితే, ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశమేమి? ధర్మశాస్త్రము అతిక్రమమునుబట్టి అనుగ్రహింపబడింది, క్రీస్తు వద్దకు నడిపించే బాల శిక్షకునిగా యివ్వబడింది (గలతీ. 3:19, 24).

మనమేమైయున్నామో దానినిబట్టి నరులముగా మనము దేవుని అంగీకారమై యుంటామని మనలో కొందరు భావిస్తారు. నరుడు తనను తాను రక్షించుకోలేడని చూపడానికి ధర్మశాస్త్రము ఒక విధంగా మన ప్రయోజనం కొరకు చేయబడిన ఎక్స్‌పెరిమెంట్ అయ్యింది.

కెనడాలో నారింజ కాయలు కాయవని ఫ్లోరిడా వ్యవసాయకుని ఒప్పింపజూచిన ఒక మనిషితో దీన్ని పోల్చవచ్చు. ఇది చేయడానికిగాను, నారింజ తోటకొరకు కెనడాలో అతివేడిగా ఉండే దక్షిణపు ఏటవాలు భాగాన్ని అతడు ఎన్నుకుంటాడు. కొన్ని సంవత్సరాలు పేరుకున్న మంచు, కురిసే మంచులతో, విఫలమైన తరువాత, నారింజ కాయలు కెనడాలో పండవని ఒప్పుకుంటాడు.

అదే విధంగా నమ్మకస్థుడైన అబ్రాహామును దేవుడు ఎన్నుకొని, దుష్ట జనములలో నుండి అతని సంతతివారిని వేరుచేసి, పరిపూర్ణమైన ప్రమాణాన్ని దేవుడు వారికి అనుగ్రహించాడు (రోమా 7:12). తమకు తామే ఏ జనమైనా నీతిమంతులు కాగలిగి నట్టయితే, అలా ఉండడానికి ఇశ్రాయేలీయులకు మహా గొప్ప అవకాశము అనుగ్రహింప బడింది, కాని వారందరు పాపం చేశారు (రోమా 3:9, 10). అన్ని కాలాలకు, దేవుడు, నరుడు సొంతగా నీతిమంతుడు కాలేడు, అయితే పాపక్షమాపణ నిమిత్తము తన కుమారుని మరణమే అవసరమైనదనియు రుజువు చేశాడు. మన దోషములను కప్పు కనికరమును ప్రసాదించే రక్షకుడు అవసరమైయున్నట్టు మనకు తీర్మానంగా చూపించడమే ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశమైయుంది.

## V. దేవుని సంకల్పము

1. లోకాన్ని అబ్రాహాము సంతతి ద్వారా ఆశీర్వదించడానికి దేవుడు సంకల్పించాడు. ధర్మశాస్త్రము దేవుని సంకల్పాన్ని నిరర్థకం చేయలేకపోయింది (గలతీ. 3:17). ధర్మ శాస్త్రమే ఆశీర్వాదాన్ని ప్రసాదించగలిగియున్నట్టయితే, ప్రభువైన యేసు మరణం అవసరం లేకుండాపోయేదే (గలతీ. 2:21). ఈ ఆశీర్వాదాన్ని ప్రసాదించడానికి దేవుడు ధర్మశాస్త్రాన్నీ, నిబంధనను సంకల్పించలేదు.

దేవుడు ఏమి చేయడానికి ఏర్పాటు చేశాడు? [యిర్మీయా 31:31, 32 చదువు.] దేవుడు ఏమి చేస్తానని వాగ్దానం చేశాడు? అది ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధన వంటిదా? [ఖాళీలను "క్రొత్త" మరియు "కాదు" అనే మాటతో పూరించు.]

2. క్రొత్త నిబంధన ఏమి ప్రసాదిస్తుంది? [హెబ్రీ. 8:12 చదువు.] క్రొత్త నిబంధన క్రింద దేవుడు ఎలాగుంటానని తెలిపాడు? ["దయకలిగి" అనే దానితో ఖాళీని పూరించు.]

3. మొదటి నిబంధన కనికరముతో కట్టబడనంత మాత్రాన, వారు కనికరము పొందతగరనియా దాని భావం? అబ్రాహాము ద్వారా వాగ్దానం చేయబడిన ఆశీర్వాదము వారుకూడా పొందవచ్చు, గాని అది ధర్మశాస్త్రమును ఆధారం చేసికొని కాక, దేనిని ఆధారం చేసికొని పొందుతారు? [హెబ్రీ. 9:15 చదువు.] ఏ నిబంధనలో ఉన్నవారికొరకు ప్రభువు మృతి చెందారు? ["మొదటి" అనే దానితో ఖాళీని పూరించు.] ఎవరైనా దేవుని వద్దకు రాగోరితే, అది కేవలం క్రీస్తుయేసు ద్వారానే రావలసియుంటుంది (యోహాను 14:6). ఎల్లప్పుడు యిదియే దేవుని ఏర్పాటైయుంది. ప్రభువైన యేసు రక్తం ద్వారానే లోక పాపము క్షమింపబడుతుంది. ధర్మశాస్త్రము కనికరమునుగాని, క్షమాపణను గాని ప్రసాదించలేదు. దాని క్రిందనున్నవారిని అది కేవలం శపించింది.

4. క్రొత్తది ఎప్పుడు అమలులోనికి వచ్చింది? [హెబ్రీ. 9:16, 17 చదువు.] అది ఎప్పుడు అమలులోనికి వచ్చింది? ["మరణంతో" అని ఖాళీని పూరించు.] మరణ శాసనము వ్రాసినవాడు మరణించేవరకు అది మృతతుల్యమైనదే. క్రీస్తు యేసు యొక్క నిబంధన విషయంలో కూడా అదే సత్యం. ప్రభువైన యేసు మరణం దానిని అమలులోనికి తెచ్చింది.

5. క్రొత్త నిబంధన పాత నిబంధన స్థానాన్ని భర్తీ చేసిందా? [హెబ్రీ. 10:9 చదువు.] రెండవ దానిని ఏమి చేయునట్లు, మొదటి దానిని ఏమి చేశాడు? ["స్థాపించునట్లు," "ఎత్తివేసెను" అనే మాటలతో ఖాళీలను పూరించు.] తన మరణమందు రెండవ నిబంధనను ప్రభువైన యేసు అమలులోనికి తెచ్చినప్పుడు, ఆయన మొదటిదానిని ఎత్తివేశాడు. [వెనుకతట్టు "మొదటి (పాత) నిబంధన" మరియు "రెండవ (క్రొత్త) నిబంధన" అని వ్రాయి. 120వ పేజీ చూడు.]

6. వీటిలో ఏది శ్రేష్ఠమైనది? ఎందువలన? [హెబ్రీ. 8:6 చదువు.] రెండవదాని వాగ్దానములు మొదటిదాని వాగ్దానములు ఎలా పోల్చబడ్డాయి? ఈ వాగ్దానాలు ఏమై ఉన్నాయి? ["శ్రేష్ఠమైన" అనే పదంతో ఖాళీని పూరించు.] మొదటి నిబంధనను గైకొనినవారికి ఏమి వాగ్దానం చేయబడింది? సంపన్నతతో కూడిన దేశం వారికి వాగ్దానం చేయబడలేదా (ద్వితీయో. 5:33)? మనకు వాగ్దానం చేయబడిన శ్రేష్ఠమైనది ఏది? [1 పేతురు 1:3, 4 చదువు.] ఇశ్రాయేలు దేశంలో సంపన్నతతోను దీర్ఘాయువుతోను బ్రతికే దానికంటె "పరలోకపు" దీవెన మిక్కిలి శ్రేష్ఠమైనది కాదా?

పాత దానికంటె క్రొత్త నిబంధన ప్రసాదించే మేళ్ళు ఏమి? [వెనుకతట్టు పాత నిబంధన ప్రసాదించే దానికి ఎదురుగా: "1. (దీవెన) ఆశీర్వాదము (గలతీ. 3:14)"; "2. జీవము (గలతీ. 3:21)"; "3. నీతి (గలతీ. 2:21)"; "4. కనికరము (హెబ్రీ. 8:12)"; మరియు "5. కృప (యోహాను 1:17)" అని వ్రాయి. 120వ పేజీ చూడు.]

ఈ రెండింటిలో నీవు ఏ నిబంధన క్రింద జీవింపగోరతావు? ఎందువలన? క్రొత్త నిబంధన క్రింద మనకు శ్రేష్ఠమైన లాభాలు, శ్రేష్ఠమైన వాగ్దానాలున్నాయి. మనం తప్పక మొదటి నిబంధన క్రింద ఉండేలా వెనుకకు వెళ్లం.

[ఈ సందర్భంలో నైతిక సూత్రాలు శాశ్వతమైనవనియు, క్రొత్త నిబంధన శాశ్వతమైన నైతిక సూత్రాలను రద్దుపరచదని వివరించాలి. అంటే, మనం నరహత్య చేయకూడదు,

అబద్ధ సాక్ష్యము పలుకకూడదు, వగైరాలను రద్దు చేయలేదన్న సంగతి ఉపాధ్యాయుడు వివరింపగోరవచ్చు. క్రొత్త నిబంధనలో ఈ సూత్రాలు చేర్చబడ్డాయి గాని, సబ్బాతు చేర్చబడలేదు. సబ్బాతు అనేది ఇశ్రాయేలీయులకు జాతీయ సెలవు దినంగా యివ్వబడింది, అది వారికి జ్ఞాపకార్థ దినం, అందులో వారు విశ్రమించి, ఐగుప్తులో వారు బానిసలై యుండిన విషయాన్ని జ్ఞాపకం చేసికోవాలి (ద్వితీయో. 5:15). సృష్టి యొక్క జ్ఞాపకార్థ దినంగా అది సమర్పింపబడింది కాదు. ఆయన ఏడవ దినమున విశ్రమించినందున, ఐగుప్తులోని విశ్రాంతిలేని దాస్యమునుండి వారి విడుదలను జ్ఞాపకం చేసికొనేలా ఏడవ దినాన్ని దేవుడు వారికి విశ్రాంతి దినముగా అనుగ్రహించాడు (నిర్గమ. 20:11). వారంలో మొదటి దినం, విశ్రాంతి దినానికి మరు దినం (మత్తయి 28:1; మార్కు 16:1; లూకా 24:1), క్రైస్తవులు కూడే దినం (అపొ. 20:7). పాప మరణములనుండి వారి విమోచనను క్రైస్తవులు జ్ఞాపకం చేసికొనే జ్ఞాపకార్థ దినం వారంలో మొదటి దినం, ప్రభువైన యేసు పునరుత్థానంమీద అది ఆధారపడింది. అది వారికి ఆత్మసంబంధమైన విశ్రాంతి దినమే గాని, ఇశ్రాయేలీయులకు సబ్బాతువంటి భౌతికమైన విశ్రాంతి దినము కాదు.]

మానవాళిని రక్షించడానికి రక్షకుడే కావాలి గాని, ధర్మశాస్త్రము పనికిరాదని చూపడానికి దేవుడు తన సంకల్పంలో ఒక దేశపు జనులను ఉపయోగించుకొన్నట్టు ఈ పాఠంలో చూచాం. మరియు మానవ జాతిని రక్షించడం తన కుమారుడైన యేసు యొక్క సిలువ మరణం ద్వారా జరిగించడమే ఆయన సంకల్పమైయున్నది.

**సంగ్రహము**

ఈ స్టడీ షీటులో, మనలను మన పాపములనుండి రక్షించడానికి బయలుపరచబడిన దేవుని సంకల్పాన్ని పరీక్షించాం. బైబిలు యొక్క చర్చనీయాంశం యిదే.

ఈ పాఠాన్ని సంగ్రహం చేయడానికి ఇందులో ఉన్న ప్రధానమైన ప్రశ్నలకు జవాబు చెప్పడమే మంచి మార్గమై ఉంటుంది.

I. దేవుడు అబ్రాహాముకు ఏ ఏర్పాటును బయలుపరచాడు? అబ్రాహామునుండి ఒక గొప్ప జనమును చేస్తానని దేవుడు అతనికి బయలుపరచాడు (పాత నిబంధన యొక్క చర్చనీయాంశమిది) మరియు తన సంతతిలో ఒకడైయున్న యేసు ద్వారా సమస్త జనములను ఆయన ఆశీర్వదిస్తానని తెలిపారు (ఇది క్రొత్త నిబంధన చర్చనీయాంశం.)

II. గొప్ప జనం ఎలా వృద్ధి పొందారు? ఇస్సాకు, యాకోబుల ద్వారా వచ్చిన అబ్రాహాము సంతతివారు 70 మందిగా ఐగుప్తునకు ప్రవేశించి, మోషే అహరోనుల నాయకత్వం ద్వారా ఐగుప్తునుండి బయటికి వచ్చినప్పుడు, 603,550 సైనికులును, 22,000 లేవీ గోత్రికుల పురుషులతో కూడినవారై ఉండి మూడునుండి అయిదు మిలియన్ల మధ్య ఉండే జనాంగంగా రూపొందారు.

III. ఇశ్రాయేలీయుల రాజ్యాంగ చట్టమేమి? సీనాయి పర్వతము వద్ద దేవుడు వారికి ధర్మశాస్త్రాన్ని అనుగ్రహించాడు, దానిని వారు ఇశ్రాయేలు దేశములో అనుసరించవలసి యుండింది. దేవుడు వారితో చేసిన నిబంధన (వారితో దేవుని ఒప్పందం) వారి ధర్మశాస్త్రంలో భాగమైయుంది (రోమా 13:8-10). దేవునితో ఈ నిబంధనను వారు

నిలుపుకున్నట్టయితే, వారి దేశములో దీర్ఘాయుషుగలవారు గాను ఐశ్వర్యవంతులు గాను ఉంటారు, కాని వారు ఆ నిబంధనను భంగం చేసికొన్నట్టయితే, వారు ఆ దేశమునుండి తీయబడినవారై జనముల మధ్య చెదరినవారైయుంటారు.

IV. మొదటి నిబంధనతో ఉన్న సమస్య ఏమి? ధర్మశాస్త్రము క్రిందనున్నవారు దానిని అనుసరించనందున, ధర్మశాస్త్రము వారిని శాపమునకు, శిక్షకు, మరణ దండనకు లోను చేసింది. దీనికి కారణమేమంటే, అందులో కనికరము ప్రసాదింపబడలేదు.

V. కనికరమును ప్రసాదించడానికి దేవుడు ఏమి చేశాడు? కనికరమును ప్రసాదించే క్రొత్త నిబంధనను, క్రొత్త ఒడంబడికను దేవుడు తెచ్చాడు. క్రీస్తు మరణము ద్వారా మొదటి నిబంధన ఎత్తివేయబడి, క్రొత్త నిబంధన స్థిరపరచబడింది, మొదటి నిబంధన ప్రక్కన పెట్టివేయబడింది, మొదటిదాని స్థలంలో రెండవది పెట్టబడింది, క్రొత్తది ఎక్కువైన వాగ్దానములనుబట్టి శ్రేష్ఠమైన నిబంధనయై ఉంది. (భూమిమీద ఐశ్వర్యంతో కూడిన దీర్ఘాయువుకంటె పరలోకంలోని నిత్య జీవము మిక్కిలి శ్రేష్ఠమైనదే గదా.)

నేడు మనము క్రొత్త నిబంధన యొక్క నియమావళి క్రింద జీవించాలి. మొదటి దాని క్రిందికి మనం వెళ్ల కోరకూడదు. ఎందుకంటే, దాని క్రింద ఉండడానికి ప్రయత్నించిన వారు శిక్షావిధికి లోనయ్యారు సరిగదా. శాపానికి కూడా లోనైయున్నారు. మనం రెండవ దానిక్రింద జీవించాలి. ఎందుకంటే, దాని ద్వారా మనము కృపను, కనికరమును పరలోకంలో నిత్య జీవార్థమైన నిరీక్షణను పొందుతాం.

అనేక సంగతులను గ్రహించుకొనడానికి ఈ పాఠం సహాయపడుతుంది: (1) పాత నిబంధన యొక్క చట్టాల క్రింద క్రైస్తవులు ఉండని కారణం; (2) శనివారం అంటే, సబ్బాతు దినాన క్రైస్తవులు విశ్రమించని కారణం; (3) జనులు ఎలా క్రైస్తవులు కావాలో క్రీస్తు మరణానంతరపు మార్పులను ఆలోచింపవలసిన కారణం; (4) క్రైస్తవ జీవితం ఎలా జీవించాలో నేర్చుకొనడానికి క్రైస్తవులు క్రొత్త నిబంధనను చదువవలసిన కారణం (తెలిసికొనడానికి యిది సహాయం చేస్తుంది).

[ఈ పాఠాన్ని సంగ్రహం చేసిన తరువాత, ధర్మశాస్త్రం పట్ల తన తత్వమేమిటో ఉపాధ్యాయుడు తన విద్యార్థిని అడగాలి; అతడు ధర్మశాస్త్రాన్ని చదివి అందులో ఉన్న వాటన్నిటికి విధేయుడు కావాలని తలంచినట్లయితే, పాపక్షమాపణకొరకు ధర్మశాస్త్రంలో ఏమి కావాలో అతడు చదివిన తరువాత ఏమంటాడో కనుక్కోవాలి.

మరొక పఠనం కొరకు ఉపాధ్యాయుడు ఏర్పాటు చేయాలి. పాత నిబంధన క్రింద పాపక్షమాపణ అనే అంశాన్ని చదువుదాం అని విద్యార్థికి చెప్పాలి.]

## సువార్త సేవ

"–నా వెంబడి రండి, నేను మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేసెదను" (మార్కు 1:17). ఈ మాటలలో (ప్రభువైన) యేసు భావమేమి? తమ జీవనంకొరకు చేపలుపట్టుకునేవారికి ఈ ఆహ్వానం యివ్వబడింది. వారు చేపలు పట్టుకొంటూ ఉన్నారు; యిప్పుడు వారు మనుష్యులను పట్టుకుంటారు! మార్కు 1:17కు సమాంతరమైన లేఖన భాగమైన లూకా 5:10 మరింత స్పష్టంగా ఈ విషయాన్ని వెలుపలికి తెస్తుంది: "భయపడకుము; ఇప్పటినుండి నీవు మనుష్యులను పట్టువాడవై యుందువు."

"పట్టుటకు లూకా ఉపయోగించిన *zogreo* అనే పదానికి అక్షరార్థం, సజీవంగా తీసికొను, లేక జీవితాంతం ఉండేలా పట్టుకొనుట."

Delos Miles
*Master Principles of Evangelism*

"ఈ సంవత్సరం 97 మరియు 98 వ్యక్తులను చేరే దాని మధ్య వ్యత్యాసం ఒక అమూల్యమైన ఆత్మ! 15 మరియు 16 మంది వ్యక్తులను చేరింది విభాగింపబడిన గృహము కావచ్చు, ఒకని తండ్రికి కావలసింది క్రీస్తు, క్రైస్తవ సహవాసము, లేదా ఆత్మసంబంధమైన నాయకత్వపు విషయంలో దాగియున్న ఒక యువకుని శక్తి వృద్ధి చెందకుండపోతుంది."

Charles Livingstone
*Using the Sunday School to Reach People*

"క్రైస్తవులుగా మనం యితరులకు ఋణపడియున్న తొలి పరిచర్య ఏమంటే, అతని లేక ఆమె చెప్పేది వినడమే."

Dietrich Bonhoeffer
*Life Together*

"సువార్త సేవ ఏదో ఒక దానితో గాక, ఎవరో ఒకనిచే చేయబడేదైయుంది. … సువార్త ఎవరో ఒక ఆయనకే కాని ఏదో యొక దానికి సంబంధించింది కాదు. అది మనస్సుకు అగోచరమైన సిద్ధాంతమో లేక యాంత్రిక కార్యక్రమమో కాదు ఎందుకంటే అది దేవుని ప్రేమయొక్క ముఖవైఖరియై ఉంది మరియు దేవుడు ఒక వ్యక్తియై ఉన్నాడు. సందేశాన్ని యితరులకు గ్రహింపజేయడానికి ఒక పద్ధతిని ఉపయోగించాలి, కాని ఆహ్వానాన్ని విస్తరింపజేసేది రక్త మాంసాలే."

Robert Coleman
*They Meet the Master*